
బీర్‌పూర్ లక్ష్మీనరసింహ ఆలయంలో స్వామివారి కల్యాణం


రాయికల్‌లో పంచముఖ లింగానికి భక్తుల అభిషేకం


ధర్మపురి: అక్కపెల్లి రాజరాజేశ్వర స్వామి ఆలయంలో భక్తుల రద్దీ


పెగడపల్లి శివాలయంలో పూజలు చేస్తున్న ఎంపీ వంశీకృష్ణ

హర హర.. మహాదేవ...

జగిత్యాలటౌన్/జగిత్యాలరూరల్/కోరుట్ల/కోరుట్ల రూరల్/ధర్మపురి/మెట్‌పల్లి/రాయికల్/ పెగడపల్లి/మల్యాల/ సారంగాపూర్/ కథలాపూర్/ మల్లాపూర్: మహా శివరాత్రి వేడుకలు బుధవారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. శైవ ఆలయాలు శివనామ స్మరణతో మారుమోగాయి. పలు ఆలయాల్లో శివపార్వతుల కల్యాణం వైభవంగా నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా శివుడికి అభిషేకాలు, హోమాలు చేశారు. భక్తులు రాత్రి 12 గంటలకు లింగోద్భవ దర్శనం చేసుకున్నారు. శివ భక్తులు భక్తి శ్రద్ధలతో ఉపవాసం ఉన్నారు. ప్రజా ప్రతినిధులు వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.


కథలాపూర్: లొంకరామేశ్వర ఆలయంలో భక్తుల పూజలు


పొలాస పాలస్తేశ్వరస్వామి దేవాలయంలో భక్తుల పూజలు


ఎర్దండిలో గోదావరి జలాలతో శివలింగానికి అభిషేకం చేస్తున్న భక్తులు


మార్కండేయ ఆలయంలో భోగ శ్రావణి పూజలు


మల్యాలలో శివలింగానికి జలాభిషేకం


మొగిలిపేట మహాదేవుని ఆలయంలో స్వామి వారి కల్యాణం


తుంగూర్ గుట్టరాజేశ్వరస్వామి ఆలయంలో స్వామివారి కల్యాణం


హరిహర ఆలయంలో దర్శనానికి బారులుతీరిన భక్తులు


పెగడపల్లి శివాలయంలో స్వామివారి కల్యాణం


కోరుట్ల నందీశ్వర ఆలయంలో జువ్వాడి నర్సింగరావు, కృష్ణారావు పూజలు

క్లుప్తంగా

శ్రీ వీరభద్ర శతకం పుస్తకావిష్కరణ


పుస్తకం ఆవిష్కరిస్తున్న నాయకులు

కథలాపూర్: మండలకేంద్రానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు పులికాంత విద్యాసాగరయ్య రచించిన శ్రీ 'వీరభద్ర శతకం' పుస్తకాన్ని స్థానిక నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు బుధవారం ఆవిష్కరించారు. ముందుగా శ్రీ వీరభద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి, పుస్తకాన్ని ఆవిష్కరించారు. రచయిత పులికాంత విద్యాసాగరయ్యను గ్రామస్తులు శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో యువజన సంఘం సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

అధిక ధరలకు బెల్లం, కొబ్బరికాయల అమ్మకం


అధిక ధరలపై నిలదీస్తున్న నాయకులు

సారంగాపూర్: ప్రముఖ పుణ్యక్షేత్రం దుబ్బరాజన్న ఆలయంలో కొబ్బరికాయలు, బెల్లం అమ్మకాలకు అధికారికంగా టెండరు పొందిన కాంట్రాక్టర్ ఇష్టారీతిలో వీటి అమ్మకాలు జరుపుతుంటే అటువచ్చిన దుబ్బరాజన్న ఆలయ అధికారులు, సిబ్బంది పట్టించుకోలేదు. తదద అన్నట్లు వ్యవరించడపై భక్తులు తీవ్రస్థాయిలో విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. దుబ్బరాజన్న బ్రహ్మోత్సవాల్లో టెండర్ దారుడు కొబ్బరికాయ ఒక్కటి రూ. 30, బెల్లం కిలో రూ. 60 అమ్మాలి, కాని నిబంధనలకు విరుద్ధంగా టెండరుదారుడు కోనేరు వద్ద ఏర్పాటు చేసిన దుకాణంలో కొబ్బరికాయ రూ. 50, బెల్లం కిలో రూ. 100 అమ్ముతున్నాడు. ఈ విషయంపై భక్తులు ప్రశ్నిస్తే, దుకాణాదారుడు నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడంతో అక్కడికి చేరుకున్న ఆలయ ఉత్సవ కమిటీ మాజీ సభ్యులు దీనిపై ప్రశ్నిస్తే టెండరు దారుడు తాను దేవాదాయశాఖ అధికారులకు తెలిసే అమ్మకాలు సాగిస్తున్నానని చెప్పడం విశేషం.

ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

రాయికల్/మల్లాపూర్/ఇబ్రహీంపట్నం/కథలాపూర్/మల్యాల/సారంగాపూర్/పెగడపల్లి: పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. మల్లాపూర్, ఇబ్రహీంపట్నం, కథలాపూర్,పెగడపల్లి మండల కేంద్రాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది సామగ్రితో చేరుకున్నారు. మల్లాపూర్‌లో 1038 పట్టభద్రులు, 19 ఉపాధ్యాయులు, ఇబ్రహీంపట్నంలో పట్టభద్రులు 611, టీచర్లు 21 మంది, కథలాపూర్‌లో పట్టభద్రులు 863, టీచర్స్ ఓటర్లు 23 మంది, పెగడపల్లిలో 1640 మంది పట్టభద్రులు, మల్యాల మండలంలో 1956 మంది పట్టభద్రుల ఓటర్లు, 35మంది టీచర్ ఎమ్మెల్సీ ఓటర్లు, సారంగాపూర్ 532, బీర్‌పూర్ 615 ఎమ్మెల్సీ ఓటర్లు ఉన్నారు. పోలింగ్ కేంద్రాలకు అధికారులు, సిబ్బంది సిబ్బంది చేరుకుని ఎన్నికల సామాగ్రిని పోలింగ్ కోసం సిద్ధం చేసుకున్నారు.


పెగడపల్లిలో పోలింగ్ సామగ్రితో వచ్చిన ఎన్నికల సిబ్బంది

రాయికల్ పట్టణంలోని మూడు పోలింగ్ కేంద్రాల్లో 2170 మంది పట్టభద్రులు 66 మంది ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నట్లు తహసీల్దార్ ఖయ్యూం తెలిపారు.

శివగాన స్వరాభిషేకం ప్రారంభం

జగిత్యాలటౌన్: మహాశివరాత్రిని పురస్కరించుకుని జగిత్యాల పట్టణం వాణినగర్ శ్రీరాజరాజేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో బుగ్గారం గ్రామానికి చెందిన గాయకుడు నక్క రాజు నిర్వహిస్తున్న స్వరాభిషేకం బుధవారం ప్రారంభమైంది. గత 13 ఏళ్లుగా ఈ స్వరాభిషేకం చేస్తున్నారు. 24గంటల పాటు ఈ కార్యక్రమం సాగనుంది. ట్రస్మా జిల్లా అధ్యక్షుడు బోయినపల్లి శ్రీధర్‌రావు దంపతులు, ఆలయ కమిటీ సభ్యులు అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.


శివగానం ఆలపిస్తున్న గాయకుడు నక్క రాజు

ఆలయ పునర్నిర్మాణానికి భూమిపూజ


భూమిపూజ చేస్తున్న అర్చకులు, గ్రామస్తులు

సారంగాపూర్: బీర్‌పూర్ మండలం మంగేళ గ్రామ శివారుల్లోని శ్రీరామాలింగేశ్వరస్వామి పురాతన ఆలయం పునర్నిర్మాణానికి బుధవారం మహాశివ రాత్రి సందర్భంగా శిలాన్యాస (భూమిపూజ) కార్యక్రమాన్ని బీర్‌పూర్ శ్రీలక్ష్మీనృసింహస్వామి ఆలయ అర్చకుడు వొద్దిపర్తి మధుకుమారాచార్యులు ఆధ్వర్యంలో నిర్వహించారు. 500 ఏళ్ల చరిత్ర ఉన్న ఈ ఆలయం పూర్తి శిథిలావస్థకు చేరడంతో గ్రామస్తులు, భక్తులు దాతల సహకారంతో రూ. 1 కోటి వరకు వ్యయం చేసి భారీ ఎత్తున నిర్మించాలని సంకల్పించారు.



కథలాపూర్: మండలంలోని పెగ్గెర్ల, కథలాపూర్, దూలూర్, దుంపేట గ్రామాల నుండి ఎస్సారెస్పీ వరదకాలువ వెళ్తోంది. వరదకాలువకు ఎత్తుగా ఉన్న చెరువులకు నీళ్లు చేరడం లేదు. అధికారులు చొరవ చూపి వరదకాలువ నుంచి ఎత్తుగా ఉన్న గ్రామాల్లోని చెరువులను ఎత్తిపోతల ద్వారా నింపాలని ఆయా గ్రామాల రైతులు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
ఎండీ రఫీ, నీటిపారుదల శాఖ డీఈ, వేములవ సెల్ నంబర్: 9100846286

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9705346639, 9440061630, 9705346643

ఆలయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

- ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

పెగడపల్లి: ఆలయాల అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. పెగడపల్లి రాజన్న, వెంగళాయిపేట శివాలయాల్లో బుధవారం ప్రత్యేక పూజలు చేసి, కోడె మొక్కు చెల్లించుకున్నారు. స్థానిక పోలీస్‌స్టేషన్ చౌరస్తా వద్ద కమాన్, ఆలయం చుట్టూ ప్రహరీ నిర్మాణం, రాజగోపురం మిగులు పనులకు నిధులు మంజూరు చేయాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు. స్పందించిన ఆయన దేవాదాయశాఖ నుంచి నిధులు వచ్చేలా చూస్తానని హామీ ఇచ్చారు. అర్చకులు శ్రీనివాస్ శర్మ, వినయ్‌శర్మ ఆయనకు స్వామివారి చిత్రపటం, తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ కమిటీల చైర్మన్లు ఒరుగల శ్రీనివాస్, కొండల్‌రావు, ప్రధాన కార్యదర్శి రామచంద్రం, మాజీ సర్పంచ్‌లు శ్రీనివాస్, తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాములుగౌడ్, నాయకులు పాల్గొన్నారు.


కోడెమొక్కు చెల్లిస్తున్న విప్ లక్ష్మణ్‌కుమార్

సోమేశ్వర దర్శనానికి పోటెత్తిన భక్తులు


సోమేశ్వర కొండపై స్వామి వారి కల్యాణం


సోమేశ్వరునికి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే సంజయ్

మల్లాపూర్: శ్రీకనకసోమేశ్వర స్వామి జాతర మహోత్సవాల్లో భాగంగా బుధవారం శ్రీ కనక సోమేశ్వర ఆలయం భక్తులతో పోటెత్తింది. కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల నుంచి వేలాదిగా భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ చైర్మన్ సంగ గంగరాజం స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించారు.అర్చకులు స్వామి వారి కల్యాణం వైభవంగా నిర్వహించారు.ఎస్సై రాజు నేతృత్వంలో పోలీసులు ప్రత్యేక బందోబస్తు చేపట్టారు.

సోమేశ్వరకొండను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతాం

శ్రీ కనక సోమేశ్వర స్వామి కొలువుదీరిన మల్లాపూర్ సోమేశ్వర కొండను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దామని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ అన్నారు. బుధవారం రాత్రి ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ సోమేశ్వర కొండపైకి వెళ్లి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఆగస్టు 10న తెలంగాణ ప్రవాసీ దివస్‌గా నిర్వహించాలి

జగిత్యాలరూరల్: కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ మంత్రిగా సేవలందించిన తెలంగాణ వాసి పి.శివశంకర్ జన్మదినం ఆగస్టు 10న ప్రతి ఏటా తెలంగాణ ప్రవాసీ దివస్‌గా నిర్వహించాలని టీపీసీసీ ఎన్ఆర్ఐసెల్ కన్వీనర్ మంద భీంరెడ్డి అన్నారు. బుధవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మెయిల్ ద్వారా లేఖ పంపించారు. రాజీవ్‌గాంధీ ప్రధానిగా ఉన్న సమయంలో శివశంకర్ 1986లో మే 12 నుంచి 22 వరకు విదేశీ వ్యవహారాల శాఖ మంత్రిగా పనిచేశారని గుర్తుచేశారు.

మానవత్వం చాటుకున్న కానిస్టేబుల్

జగిత్యాలక్రైం: సారంగాపూర్ మండలం పెంబట్ల దుబ్బరాజన్న జాతరలో బుధవారం భక్తుల రద్దీ తీవ్రంగా ఉండటంతో విధుల్లో ఉన్న హెడ్‌కానిస్టేబల్ రాజు దర్శనానికి వచ్చిన వికలాంగున్ని చూసి చలించి అతన్ని భుజాలపై ఎత్తుకుని దేవాలయంలోకి తీసుకెళ్లి దర్శనం చేయించి మళ్లీ తిరిగి దివ్యాంగున్ని ఎత్తుకుని వచ్చి వారి కుటుంబ సభ్యులకు అప్పగించారు. దీంతో దివ్యాంగుడు హెడ్‌కానిస్టేబుల్ రాజుకు కృతజ్ఞతలు తెలిపారు.


దివ్యాంగున్ని ఎత్తుకుని వెళ్తున్న కానిస్టేబుల్